క్లుప్తంగా

కిడ్నీ బాధితులను ఆదుకోవాలి

గుంతకల్లుటౌన్: ములకలపెంటలో కిడ్నీ బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలో సీపీఎం నాయకులు కిడ్నీ బాధితులను పరామర్శించారు. అనంతరం స్థానిక సీపీఎం కార్యాలయంలో రాంభూపాల్ విలేకర్లతో మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులను ఆదుకోవడానికి సీపీఎం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నేతలు భజంత్రీ శ్రీనివాసులు, దాసరిశ్రీనివాసులు, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

బుక్కరాయసముద్రం: శింగనమల నియోజకవర్గంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ భాస్కర్, సర్పంచ్ పార్వతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. కొర్రపాడు గురుకుల బాలికల పాఠశాల గతంలో రాప్తాడు సమీంలోని పంగల్ రోడ్డు సమీపాన నిర్వహిస్తుండేవారన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గెలిచిన తరువాత ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల కొర్రపాడుకు మార్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు. పాఠశాల నిర్మాణానికి టీడీపీ హయాంలో బిల్లులు పెండింగ్‌లో ఉండగా ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కరించాన్నారు. ఈ నెల 14న పాఠశాల నూతన భవనం ప్రారంభిస్తారన్నారు.

మన్యుసూక్త హోమం



హోమం నిర్వహిస్తున్న పండితులు

గుంతకల్లు: కసాపురం నెట్టికంటి ఆంజినేస్వామి ఆలయంలో మంగళవారం ఆంజనేయస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా మన్యుసూక్త హోమం నిర్వహించారు. ఉదయాన్నే ఆంజనేయస్వామి మూలవిరాట్‌కు అభిషేకం, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాగశాలలో హోమం నిర్వహించారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గార్లదిన్నె: మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్ర తెలిపారు.

తాడిపత్రి టౌన్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న బాబు డాక్టర్ వీధిలో బుధవారం ఉదయం 7–30 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది.

సీసీరోడ్డు నిర్మాణం అడ్డగింత

గార్లదిన్నె: కొప్పలకొండలో సీసీ రోడ్డు వేయకుండా అధికారులకు అడ్డుకున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాగర్ పేర్కొన్నారు. ఎస్ఐ వివరాల మేరకు.. గ్రామంలో కురుబ వీధిలో ఉజ్జినప్ప ఇంటి నుంచి వడ్డే అనంతమ్మ ఇంటి వరకు ప్రభుత్వం కొత్తగా సీసీ రోడ్డు మంజూరయింది. సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మహమ్మద్ బుడేన్ బాషా కూలీలతో కలసి రోడ్డు పని చేస్తుండగా అక్కడ నగేష్, ధనుంజయ, శివయ్య, లింగా, నాగార్జున అనే వారు సీసీ రోడ్డు వేయరాదని అడ్డుకున్నారు. అలాగే అధికారులు నచ్చ చెప్పే ప్రయత్నం చేసిన వినకుండా రోడ్డు వేయకుండా రోడ్డుకు అడ్డంగా కూర్చున్నారు. రోడ్డు వేస్తే అందరికి ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక మహిళ నారాయణమ్మ ప్రశ్నించగా ధనుంజయ, నగేష్ ఆమెపై కట్టెతో దాడి చేశారన్నారు. దీంతో ఇంజనీరింగ్ అసిస్టెంట్ విధులకు అటంకం కలిగించారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం

● ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి





వైఎస్సార్ ఆసరా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, సభకు హాజరైన డ్వాక్రా మహిళలు

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీల్లో 98 శాతం పైగా హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర జనాదరణ లేకుండా అభాసు పాలవుతోందన్నారు. ప్రజలకు ఎటువంటి హామీలు ఇవ్వకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే స్థాయి నాయకులు రాసిచ్చిన తప్పుడు స్క్రిప్టును చదివేస్తూ సాగిస్తున్న లోకేష్ పాదయాత్రకు స్పందన కరువైందన్నారు. దీనికి వంతపాడుతూ డబ్బుకు దాసోహమైన దత్తపుత్రుడు, కులం పిచ్చోడు పవన్‌కళ్యాణ్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కులం, మతం, పార్టీ అన్నబేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్ పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తోందన్నారు. ప్రజలు ఏమంచి చేయని అబద్దాల కోరు చంద్రబాబులా కాక ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పని చేస్తున్నారన్నారు. డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీ మేరకు పామిడి మండలానికి సంబంధించి మొత్తం 828 సంఘాలకు గాను రూ.25.5 కోట్లు నాలుగు దఫాలుగా మాఫీ చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. అనంతరం మండల కేంద్రంలోని 364 సంఘాలకు రూ.3.23 కోట్లు, రూరల్‌లో 464 సంఘాలకు గాను 3.64 కోట్ల మెగా చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు అందజేశారు. అలాగే మెప్మా ఆధ్వరంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల మార్కెట్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. మండల కన్వీనర్లు కే నారాయణరెడ్డి, బొల్లు వెంట్రామిరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు, జెడ్పీటీసీ శోభారాణి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఆసిఫ్, జోజోడే కుమార్, ఓసీ కార్పొరేషన్ చైర్మన్ కుమ్మెత లక్ష్మి, వైస్ ఎంపీపీలు కాయల మహేష్, నక్కా సౌభాగ్య, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోతలయ్య స్వామి దేవర



ఎంపీ తలారి రంగయ్యకు స్వాగతం పలుకుతున్న ఆలయకమిటీ సభ్యులు

గార్లదిన్నె: జంబులదిన్నెలో మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో పోతలయ్య స్వామి దేవర ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామిని ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎంపీ తలారి రంగయ్య, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ తలారి రంగయ్యకు ఘన స్వాగతం పలికారు.

పౌష్టికాహారం పంపిణీ

యాడికి: స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం టీబీ రోగులకు ఫయాజ్‌బాషా ట్రస్టు ద్వారా పౌష్టికహారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్టు సభ్యులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, మహబుబ్‌బాషా, గురుప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ 31 మంది టీబీ రోగులకు ప్రతి నెలా పౌష్టికహారం పంపిణీ చేస్తున్నామన్నారు. ట్రస్టు సభ్యులు ప్రసాద్‌రెడ్డి, నూర్‌బాషా, జునైద్, షాషావలి పాల్గొన్నారు.

ఆలూరు ఫౌండేషన్ ద్వారా సురక్షిత నీరు



బొమ్మకుంటపల్లిలో ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సురక్షిత నీరు అందించాలన్న ఉద్దేశంతో ఆలూరు ఫౌండేషన్ ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం నార్పల, శింగనమల మండలం బొమ్మకుంటపల్లి, మద్దలపల్లి, కొరివిపల్లి, పోతురాజుకాల్వలో ఆలూరు ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే తన కుమారుడు ఆలూరు విరాట్‌తో కలిసి ప్రారంభించారు. ఒక్కో ప్లాంట్‌కు రూ.3.50 లక్షలు చొప్పున, రూ.14 లక్షలు ఖర్చు పెట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆలూరు ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే కొన్ని చోట్ల మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథరెడ్డి, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు మిద్దె కుళ్లాయప్ప, పెద్దిరెడ్డి, రమేష్‌రెడ్డి, కొండారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ సరోజమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే బంగారు భవిష్యత్తు



24వ వార్డులో సంక్షేమ పథకాలపై ఆరా తీస్తున్న వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రతి నోటా జగనన్నే మా భవిష్యత్తు అని, జగనన్నతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు సాధ్యమని ప్రజలు గర్వంగా చెబుతున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వారు 28, 24 వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ జగనన్న నాలుగేళ్ల పాలన గురించి ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. ప్రజల అంగీకారం మేరకు వారి ఇళ్లకు నువ్వే మా నమ్మకం జగన్ స్టిక్కర్లను అతికించారు. వీరితో పాటు వార్డు కౌన్సిలర్లు, ప్రభాకర్, జేసీబీ.చాంద్‌బాషా, భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుంకప్పలతో పాటు పట్టణ సచివాలయాల కన్వీనర్లు జింకల రామాంజినేయులు, ఖలీల్, వార్డు ఇన్‌చార్జ్‌లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

గుత్తి రూరల్: బసినేపల్లి, పి.ఎర్రగుడి గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సచివాలయాల మండల కన్వీనర్ సుభాష్‌రెడ్డి, సర్పంచ్‌లు మోటా పాపన్న, మహబూబ్‌బీ గృహ సారథులు, వలంటీర్లతో కలిసి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

వాహనాల పట్టివేత

యాడికి: అధిక టన్నేజితో వెళ్లుతున్న రెండు డోలమైట్ ట్రాక్టర్లు, టిప్పర్లను మంగళవారం రాయలచెరువులో పట్టుకొని పోలీస్టేషన్‌కు తరలించినట్లు అనంతపురం రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా సంబంధిత అధికారుల నుంచి విడుదల పత్రాలు తెచ్చుకొని వాహనాలను తీసుకుపోవచ్చని యాడికి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలతో మాట్లాడుతున్న కమిషనర్ జబ్బార్‌మియా

తాడిపత్రి టౌన్: మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా వార్డు సచివాలయ సెక్రటరీలను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం టౌన్ ప్లానింగ్ వార్డు సచివాలయ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటిని టౌన్ ప్లానింగ్ పరిధిలోనికి తేవాలని, అక్రమ కట్టడాలపై నిఘా ఉంచాలన్నారు. రీసర్వే సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్ సీనియర్ అసిస్టెంట్ చాంద్‌బాషా, వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

జగనన్న పాలన సువర్ణయుగం





సంక్షేమ లబ్ధిని మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మహిళతో ఆరా తీస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

● ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి

తాడిపత్రి టౌన్: రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సువర్ణయుగాన్ని తలపిస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణం 14వ వార్డు పరిధిలోని చేనేత కాలనీలో మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఘన స్వాగతం పలికారు. వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు పరమేష్, హరినాథరెడ్డి, పాండురంగయ్య, మల్లికార్జునతో కలిసి ఎమ్మెల్యే చేనేత కాలనీలో ఇంటింటికీ తిరిగి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు, యువకులను పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సచివాలయ సెక్రటరీలు, వలంటీర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాతుతూ కులాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేసి సీఎం జగనన్న ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కౌన్సిలర్లు రంగనాథరెడ్డి, చిన్ననాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు బాబు, రంగనాథరెడ్డి, వరదలయ్య, సాయి, విజయభాస్కర్, యాదవ సంఘం నేత రామచంద్రయాదవ్, నాయకులు పేరం ప్రతాపరెడ్డి, నాగభూషణం, నరసింహారెడ్డి, పక్కీరప్ప, జూటూరు బాలిరెడ్డి, విశ్వనాథ్ యాదవ్, శివ, గౌడ్‌వేణు, బాబయ్య, దివాకర్, గద్దం గణేష్, మున్సిపల్ డీఈ వెంకటసుబ్బయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలన.. సంక్షేమానికి చిరునామా

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన ప్రజా సంక్షేమానికి చిరునామాగా మారిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం చందన ఎస్సీ కాలనీ, దర్గా వీధుల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ పనితీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీని అమలు చేస్తూ జనం మెచ్చిన నాయకుడిగా రాష్ట్ర చరిత్రలో సీఎం జగన్ మోహన్ రెడ్డి నిలిచిపోతారన్నారు. డీబీటీ విధానం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధిదారులకు వారి ఖాతాలకే సొమ్మును జమ చేస్తూ పాలనలో పారదర్శకత తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు 95 లక్షల మంది ఆడపడుచులను మోసం చేశారని, ఆ ఉసురు ఊరికే పోదన్నారు. చంద్రబాబును అధికారంలోకి తీసుకురావడానికి పవన్ పనిచేస్తున్నారన్నారు. ఎంతమంది వచ్చినా సీఎం జగన్‌ను ఏమీ చేయలేరన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగతి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ రాగుల పార్వతి, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, నాయకులు ఆదిరంగారెడ్డి, వెంకటరామిరెడ్డి, శివకేశవరెడ్డి, డీలర్లు నాగరాజు, రామాంజనేయులు, దేవరాజు, రాంబాబు, రంగస్వామి నాయుడు, ఆదినారాయణ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగుల జీవితాల్లో వెలుగులు

బుక్కరాయసముద్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలన ద్వారా బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గుజ్జల సరళాదేవి నగర్, టీచర్స్ కాలనీలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ ఇంటింటికీ తిరిగి నాలుగేళ్లలో ప్రభుత్వం ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. అలాగే కాలనీల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యను తెలియజేయగా ఎమ్మెల్యేకు వెంటనే అధికారులను పిలిచి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగనన్న అధికారంలోకి వచ్చాక పేదలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అర్హులైన ప్రతి ఇంటికీ చేర్చేలా ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా వదిలేశారని విమర్శించారు. టీడీపీ హయాంలో కేవలం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు అందేవన్నారు. వైఎస్ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకే అందేవన్నారు. రూ.లక్షల కోట్లను ఒక్క రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, సీనియర్ నాయకులు ఆలూరు రమణారెడ్డి, సర్పంచ్ పార్వతి, నియోజక వర్గం యువ నేత ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి, సొసైటీ అధ్యక్షులు గువ్వల పెద్ద వెంకటరెడ్డి, మండల కన్వీనర్ అంకే నరేష్, తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ తేజోత్స్న, వైస్ ఎంపీపీ రామగోపాల్, ఉప సర్పంచ్ వరలక్ష్మి, ఎంపీటీసీలు కాలువ వెంకటలక్ష్మి, సుజాత, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు పూల నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, బుల్లే రాజా, కొండమ్మ, ముత్యాలశీనా, పురుషోత్తం, కొండన్న, చంద్రమోహన్, శేషానందరెడ్డి, సాకే లక్ష్మి నారాయణ, చెదుల్ల శ్రీనివాసరెడ్డి, పూల రంగా, కప్పల సూర్య నారాయణ, పుల్లయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

బుక్కరాయసముద్రం: రోటరీపురంలోని ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విభాగంలో థర్డియర్ విద్యార్థులు ఫిక్సెల్ 2కే–23 జాతీయ స్థాయి టెక్నికల్ సిపోజియం, ఫ్యూజన్–2కే 23(ఆన్‌లైన్)లో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ బాలకృష్ణ పేర్కొన్నారు. టెక్నికల్ విభాగంలో తమ కళాశాలకు చెందిన సీఎస్ఈ విభాగానికి చెందిన చంద్రమోహన్, హేమమంత్‌రెడ్డి, హరికృష్ణ, ఆశానిధి, జాతీయ స్థాయిలో ద్వితీయ, పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో వైష్ణవి, రోషన్, అక్షయ, విద్యార్థులు మొదటి బహుమతి సాధించారన్నారు. ప్రిన్సిపాల్, టీపీఓ రంజిత్‌రెడ్డి, హెచ్ఓడీ వీర ప్రకాష్ అభినందించారు.

'యువగళం'లో నిబంధనల ఉల్లంఘన

పెద్దపప్పూరు: మండలంలో మంగళవారం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో జేసీ అనుచరులు నిబంధనలను ఉల్లఘించారు. పాఠశాలలు, ఆలయాలు తదితర ప్రదేశాల్లో ఏ పార్టీకి చెందిన జెండాలు ఏర్పాటు చేయకూడదన్న నిబంధన ఉందన్న విషయం తెలిసి కూడా జేసీ అనుచరులు ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన అశ్వత్థ నారాయణ స్వామి క్షేత్రంతో పాటు పెద్దపప్పూరు ప్రాథమికోన్నత పాఠశాల వద్ద లోకేష్ ఫొటోతో ఉన్న ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేశారు. లోకేష్ పాదయాత్రతో పెద్దపప్పూరు నుంచి అనంతపురం వెళ్లాల్సిన వాహనదారులు చాగల్లు నుంచి వెళ్లే మార్గం లేక తిరిగి షేక్‌పల్లి మీదుగా ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది.

లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటాం

పెద్దపప్పూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించిన నారాలోకేష్ పాదయాత్రను బుధవారం అడ్డుకుంటామని ఎమ్మార్పీస్ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు ఆదినారాయణ, సీపీఐ మండల కార్యదర్శి చింతా పురుషోత్తం ప్రకటించారు. మండల కేందంలో వారు విలేకరులతో మాట్లాడారు. మంగళవారం లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా పెద్దపప్పూరులోని ఆర్టీసీ బస్టాప్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయాలని విగ్రహాన్ని ముస్తాబు చేసి దళితులు ఆహ్వానించినా లోకేష్ నిరాకరించాడన్నారు. రాజ్యంగ పాలన అని చెప్పుకుంటున్న లోకేష్ రాజ్యాంగ నిర్మాతనే అవమానించారన్నారు. నాయకులు లక్ష్మీనారాయణ, సుధాకర్, లక్ష్మన్న, వీర నాగరాజు, సూరి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ఆరుగురికి గాయాలు

గుంతకల్లు: పట్టణ శివారులోని కొనకొండ్ల రోడ్డులో మంగళవారం ఆటో బోల్తా పడి ఆరుగురు గాయపడ్డారు. కొనకొండ్ల నుంచి ప్రయాణికులతో గుంతకల్లుకు వస్తున్న ఆటో ఎంబీఏ కళాశాల వద్దకు చేరుకోగానే మలుపు వద్ద డ్రైవర్ వేగాన్ని నియంత్రించుకోలేక పోవడంతో అదుపు తప్పి బోల్తాపడింది. కొనకొండ్లకు చెందిన ఆశా వర్కర్ శాంతమ్మ, కుమారి, అనిల్, పవిత్ర, పద్దు, ఓ బాలుడు గాయపడ్డారు. క్షతగాత్రులను 108 లో గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏడీసీసీబీ చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ వీరా

● ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి

తాడిపత్రి టౌన్: బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక భగత్‌సింగ్‌నగర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు పూలే చేసిన కృషిని ఆయన కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, స్త్రీ విద్య కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు పూలే చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జ్యోతిరావు పూలే ఆదర్శంగా తీసుకుని సీఎం వైఎస్ జగనన్న పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న పూలే విగ్రహానికి వైఎస్సార్ సీపీ నేతలు కొండమ్మ, చంద్రమోహన్, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు సాకే హరి, వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ కన్వీనర్ వరికూటి కాటమయ్య నివాళులర్పించారు.

పామిడి: పట్టణంలో దళిత, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 133 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పూలే చిత్రపటానికి ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చర్మన్ ఎం వీరాంజనేయులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, ఓబులేసు యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుంతకల్లుటౌన్: మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో పెద్దపీట వేసి సామాజిక మహావిప్లవానికి నాంది పలికారని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బి.సుంకప్ప, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల రామాంజనేయులు తెలిపారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుధాకర్, నాయకులు మార్కెట్ వెంకటేష్, డిష్‌రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ విశ్వనాథ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిమి రామాంజి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్, నాయకులు సూర్యనారాయణ, పురంధర్, పద్మ పూల చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

గుంతకల్లు: రాయలసీమ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనార్టీ ప్రజా సేవ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం కార్యదర్శి బి.రాధకృష్ణ, నాయకులు నరసన్న, గాలి మల్లికార్జున, రామచంద్ర పాల్గొన్నారు.

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని పత్తి కొండ రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్ పర్సన్ బిందె వరలక్ష్మి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.